## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:162 | volume: 1, Issue:162 | శుక్రవారం 09 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్‌గా శంకర్ నాయక్ బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్:**టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్‌గా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గాంధీ భవన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గత చైర్మన్ బెల్లయ్య నాయక్ నుంచి శంకర్ నాయక్ బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది.నిఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని శంకర్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు.నిఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ప్రవీణ్ చక్రవర్తితో పాటు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్‌గా తనపై పెట్టిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ విధానాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని అన్నారు. ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ముంద్రా పోర్టులో చారిత్రక ఘట్టం



**గుజరాత్:**భారత సముద్ర, ఇంధన మౌలిక వసతుల రంగంలో చారిత్రక మైలురాయిగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దేశంలోనే తొలిసారిగా పూర్తిగా లోడ్‌తో వచ్చిన అతి భారీ క్రూడ్ ఆయిల్ నౌక విజయవంతంగా నిలయం చేరింది. ఈ ఘనతను అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ సాధించింది.నిఈ నౌక 'వెరీ లార్జ్ క్రూడ్ క్యారియర్' వర్గానికి చెందినది. దాదాపు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంతో ఉన్న ఈ భారీ నౌకను సురక్షితంగా నిలయం చేర్చడం దేశ సముద్ర రవాణా సామర్థ్యాన్ని మరో స్థాయికి తీసుకెళ్లినట్లైంది. ఇంత భారీ నౌకను పూర్తిగా లోడ్‌తో స్వీకరించే సౌకర్యం భారత్‌లో ఇదే తొలిసారి కావడం విశేషం.నిముంద్రా పోర్టు వద్ద ఆధునిక మౌలిక వసతులు, లోతైన నౌకాశ్రయ సామర్థ్యం ఉండటం వల్లే ఈ చారిత్రక విజయం సాధ్యమైందని అధికారులు తెలిపారు. భారీ క్రూడ్ నౌకల రాకతో దేశ ఇంధన దిగుమతులు మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.నిఈ విజయంతో భారత్ ప్రపంచ స్థాయి సముద్ర వాణిజ్య, ఇంధన రవాణా హబ్‌గా ఎదగడంలో మరో అడుగు ముందుకు వేసినట్లయ్యిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముంద్రా పోర్టు సామర్థ్యం పెరగడం దేశ ఆర్థిక వృద్ధికి కూడా కీలకంగా నిలవనుందని వారు చెబుతున్నారు.


## సైన్యం బీఎస్ఎఫ్ సంయుక్త శిక్షణ



**బార్మర్:** దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా భారత సైన్యం మరియు సరిహద్దు భద్రతా దళం సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో గోల్డెన్ కటార్ డివిజన్ ఆధ్వర్యంలో రాజస్థాన్‌కు చెందిన బీఎస్ఎఫ్ యూనిట్లకు ప్రత్యేక శిక్షణను నిర్వహించారు.నిరాజస్థాన్ రాష్ట్రంలోని బార్మర్ ప్రాంతంలో జరిగిన ఈ శిక్షణలో ఆయుధాల వినియోగం, ఫీల్డ్ డ్రిల్లులు, యుద్ధానికి సంబంధించిన ప్రాక్టికల్ నైపుణ్యాలపై దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో సైన్యం అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను బీఎస్ఎఫ్ సిబ్బందితో పంచుకోవడం ద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడమే ఈ శిక్షణ లక్ష్యంగా ఉంది.నిఈ సంయుక్త కార్యక్రమం ద్వారా భారత సైన్యం, బీఎస్ఎఫ్ మధ్య కార్యాచరణ సమన్వయం మరింత బలపడిందని అధికారులు తెలిపారు. సరిహద్దు భద్రత, మిషన్ ప్రభావశీలత పెంచేందుకు పరస్పర అనుభవాల పంచకం కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంయుక్త శిక్షణలు కొనసాగించి దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని వారు స్పష్టం చేశారు.

## బైటపడిన రూ.2 వేల కోట్ల భూ కబ్జా స్కామ్

– కబ్జాకు సహాయం చేసిన సబ్ రిజిస్టర్...
– నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జాకు యత్నం..!



తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 8, మనవార్త.నిరంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్తా మహబూబపేటలోని సర్వే నంబరు 44లో ఉన్న 43 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఓ ముఠా. 58 ఏళ్ల క్రితం రిజిస్ట్రేషన్ జరిగినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జాకు యత్నం. నకిలీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ భూమిని కాజేయాలనుకున్న వ్యక్తులకు సహకరించిన సబ్ రిజిస్టర్ పై సస్పెన్షన్ వేటు. మక్తా మహబూబ్ పేట భూముల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో జాయింట్ సబ్ రిజిస్టర్–2గా వ్యవహరిస్తున్న కె.మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేసిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, మధుసూదన్ రెడ్డిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

## చరిత్ర విద్యార్థిగా ఐక్యత విగ్రహం సందర్శన




**కేవాడియా:**కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు గుజరాత్‌లోని ఐక్యత విగ్రహం ప్రాంగణాన్ని మరోసారి సందర్శించారు. ఈసారి చరిత్ర విద్యార్థిగా అక్కడి మ్యూజియాన్ని సందర్శిస్తూ, నేటి భారతాన్ని రూపుదిద్దిన ఘట్టాలను తిరిగి గుర్తు చేసుకున్నానని ఆయన తెలిపారు.నిమ్యూజియంలోని గ్యాలరీలలో ప్రదర్శించిన పత్రాలు, చిత్రాలు, పురావస్తు అవశేషాలు దేశ ఐక్యత వెనుక ఉన్న అపూర్వ సంకల్పాన్ని స్పష్టంగా ఆవిష్కరిస్తున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. విభజిత ఉపఖండాన్ని ఒక్క జాతిగా మలిచిన సర్దార్ వల్లభభాయి పటేల్ దృఢనిశ్చయం, ధైర్యం, రాజనీతిజ్ఞత ఈ ప్రదర్శనల ద్వారా జీవంగా అనిపించిందని అన్నారు.నిచర్చలు, సాహసం, దూరదృష్టితో కూడిన పాలన ఎలా దేశ భవిష్యత్తును మార్చిందో ఈ మ్యూజియం నిశ్శబ్దంగానే కానీ గట్టిగా చెప్పిందని మంత్రి వ్యాఖ్యానించారు. పాఠ్యపుస్తకాలకే పరిమితమయ్యే చరిత్ర ఇక్కడ ప్రత్యక్షంగా అనుభూతి కలిగించిందని తెలిపారు.నిదేశ ఐక్యత, సమగ్రత విలువలను నేటి తరానికి గుర్తు చేసేలా ఐక్యత విగ్రహం, దాని మ్యూజియం నిలుస్తున్నాయని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సర్దార్ పటేల్ చూపిన మార్గం నేటి భారత్‌కు మార్గదర్శకమని, ఆ ఆదర్శాలు ఎప్పటికీ ప్రాసంగికంగానే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## అనుమానమే ప్రాణాలు తీసింది



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని నాగోల్ పరిధిలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ప్రేమించిన యువకుడు అనుమానించాడనే మనస్తాపంతో ఓ యువతి వాటర్ ట్యాంక్ పైనుంచి దూకి ఆత్మహత్యకు యత్నించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనకు కారణమైన ప్రియుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.వివరాల్లోకి వెళితే, ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన ఐశ్వర్య (19) తన అన్నతో కలిసి నాగోలు సమీపంలోని తట్టిఅన్నారం వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తోంది. ఆమె దూరపు బంధువైన మహేష్ అలియాస్ ఆనంద్ (23) హస్తినాపురంలో ఉంటూ ఆటో నడుపుతున్నాడు. ఏడాది క్రితం ఓ పూజలో పరిచయమైన వీరిద్దరూ ప్రేమించుకున్నారు. తమ కుమార్తె మృతికి ఆనందే కారణమని ఐశ్వర్య కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు మహేష్ అలియాస్ ఆనంద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




**రంగారెడ్డి:**తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వేగంగా ప్రయాణిస్తున్న ఓ స్పోర్ట్స్ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొనడంతో నలుగురు యూనివర్సిటీ విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకుంది.నివివరాల్లోకి వెళితే, ఐసీఎఫ్ఏఐ యూనివర్సిటీలో చదువుతున్న సూర్యతేజ, సుమిత్, శ్రీ నిఖిల్, రోహిత్ మోకిల ప్రాంతం నుంచి హైదరాబాద్కు కారులో బయలుదేరారు. మీర్జాగూడ వద్దకు రాగానే వారు ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అయింది.నిఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను వాహనం నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.నిఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర దుఃఖం అలముకోగా, ఐసీఎఫ్ఏఐ యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకుల్లో కూడా విషాద ఛాయలు కనిపిస్తున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. అధిక వేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## మాందాపూర్ లో పాలక వర్గ సమావేశం...



**చిన్న శంకరంపేట జనవరి 8 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం తురకల మాందాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బిమరి రాణి గణేష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు, గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించారు ఈ సందర్భంగా సర్పంచ్ రాణి గణేష్ మాట్లాడుతూ గెలుపొందిన తర్వాత మొట్టమొదటిసారి సమావేశం నిర్వహించడం జరిగిందని గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించడంతోపాటు వాటిని ఏ విధంగా పరిష్కరించాలో తెలపడం జరిగిందని సమస్యలు అన్నింటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి గణేష్ తో పాటు ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## మధిరలో సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

**మధిర, జనవరి 8( మన వార్త):** రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే సీఎం కప్ – సెకండ్ ఎడిషన్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సంబంధించి టార్చ్ ర్యాలీకి మధిరలో ఘన స్వాగతం లభించింది.




ఈ టార్చ్ ర్యాలీ ఈరోజు ఉదయం ఎర్రుపాలెం నుంచి ప్రారంభమై మధిర పట్టణం మీదుగా ఖమ్మం వైపు కొనసాగింది.నినిమధిరలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు, పీఈటీలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడ అధికారి టి. సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది.నినిఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ , టౌన్ సీఐ రమేష్ , ఎమ్మార్వో రాంబాబు , ఎం.డి.ఓ వెంకటేశ్వర్లు ,మండల విద్యా శాఖ అధికారి వై. ప్రభాకర్ , బెజవాడ రవి , ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా నెంబర్ కే క్రిస్టఫర్ తదితరులు హాజరై ర్యాలీని ముందుకు నడిపించారు.నినిఅలాగే మధిర మినీ స్టేడియం ఇన్‌చార్జ్ కం అడ్మినిస్ట్రేటర్ వై. చిన్ని గారు, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, షటిల్ కోచ్ సునీల్ గారు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పీడీ మరియు పీఈటీ , చైతన్య, వేణు, సునీల్, నరసింహారావు, అపర్ణ గార్లు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటినారు.

## బీసీలకు చట్టబద్ధమైన"బీసీ సబ్ ప్లాన్"అమలు చేయాలి

**–టిఆర్పి పార్టీ డిమాండ్ తో వినతి పత్రం అందజేత...**

**–వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్...**

**పెబ్బేరు.జనవరి08 (మనవార్త ప్రతినిధి)** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాన్"ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ కోరారు.ఈ మేరకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కేంద్రంలో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు తహసీల్దార్ కు గురువారం నాడు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ



తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజికం,ఆర్థిక,విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు,చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని,ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించాలన్నారు.అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు "బీసీ సబ్ ప్లాన్"కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు.నిరుద్యోగ బీసీ యువతకు,సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు.కేవలం నినాదాలతో కాకుండా,నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం టిఆర్పి పార్టీ నాయకులు పూజారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులు,విత్తనాలు విక్రయించాలి ....

**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.....**

**రామాయంపేట జనవరి 8( మన వార్త ప్రతినిధి )** రామయంపేటలోని గ్రోమోర్ ఎరువుల



దుకాణాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు,ని దుకాణంలో నిల్వ ఉన్న ఎరువుల నాణ్యత, బరువు, ధరల పట్టిక, బిల్లుల జారీ విధానం, స్టాక్ రిజిస్టర్ తదితర అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ ఎరువులు విక్రయించినా, అధిక ధరలకు విక్రయించిన చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.నిఈ సందర్భంగా రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తహశీల్దార్ రజనీకుమారి, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**–మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్...**

**సిద్దిపేట జిల్లా, జనవరి, 8 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన తాడెం రవి, అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వార్డు సభ్యులు చిన్నబోయిన మల్లేష్,మ్యాకల శ్రీనివాస్,తాడురీ లక్ష్మణ్,కొండనోళ్ల కర్ణాకర్,రాజు,కుమ్మరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష



**సిద్దిపేట జిల్లా, జనవరి 8, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 10 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, 10 మందిని హాజరుపరచగా విచారణ చేసి మందికి ₹1,02,000/- రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 05 రోజుల జైలు శిక్ష విధించారు.నిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ళ కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**–సేవ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 8, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల వడ్ల నర్సింలు(60) అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సేవా ఫౌండేషన్ తరుపున తాండ బాలకృష్ణ గౌడ్, గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సేవా ఫౌండేషన్ 24వ. కార్యక్రమం కావడంతో సామాజిక వివిధ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న బాలకృష్ణ గౌడ్ , బీద కుటుంబాలకు సేవా కార్యక్రమలో అండగా ఉంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో దొడ్డచారి, రుద్రారం భాస్కర్, కాళీదాసు, కొత్వల రాజు, కుమ్మరి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల సంఘం నూతన కమిటీ ఎన్నిక




**జహీరాబాద్, జనవరి 8 (మన వార్త):** తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ (టిఆర్ఎస్ఎంఎ) రాష్ట్ర కన్వీనర్ దశరథ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ మాజీ అధ్యక్షులు కృష్ణారెడి, మోహన్ రెడ్డి (టిఆర్ఎస్ఎంఎ) ల ఆధ్వర్యంలో జహీరాబాద్ లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జహీరాబాద్ (టిఆర్ఎస్ఎంఎ) నూతన అధ్యక్షులుగా కే శ్రీశైలం (శ్రీ నారాయణ హై స్కూల్) ను, కార్యదర్శిగా కె శేఖర్ రెడ్డి ని, కోశాధికారిగా ఆసిఫ్ (సనా స్కూల్) ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, స్థానిక 60 ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగుతుందని, ఈ కాలంలో పాఠశాలల అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు కృషి చేస్తామని ప్రమాణం చేశారు.

## కలకోట చేపల చెరువులో దొంగతనంగా చేపల వేటకు యత్నం



**–చేపలు పట్టి వదిలి వెళ్ళిన దొంగలు...**

**–సరుకు స్వాధీనం చేసుకున్న మత్స్య సహకార సంఘం సభ్యులు...**

**మధిర జనవరి8( మన వార్త):** మధిర నియోజకవర్గ బోనకల్లు మండలం నికలకోట గ్రామలో చేపల చెరువులో దొంగతనంగా చేపలు పట్టేందుకు దొంగలు చేసిన ప్రయత్నాన్ని మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు అడ్డుకున్నారు. అర్ధరాత్రి సమయంలో చెరువులోకి చొరబడి పెద్ద ఎత్తున చేపలను పట్టేందుకు కొంతమంది దుండగులు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు.నినిఅనుమానాస్పద కదలికలను గమనించిన గ్రామస్తులు వెంటనే చెరువు వద్దకు చేరుకుని దొంగలను తరిమికొట్టారు. అయితే వారు ఉపయోగిస్తున్న వలలు, బుట్టలు, ఇతర చేపల వేట సామగ్రిని గ్రామస్తులు స్వాధీనం చేసుకున్నారు. దుండగులు మాత్రం చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం.నినిఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. గత కొంతకాలంగా చేపల చెరువులపై దొంగల కన్ను పడుతుండటంతో యజమానులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోయారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెరువులకు భద్రత కల్పించాలని, రాత్రివేళల్లో గస్తీ పెంచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.నినినిఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టి దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**సిద్దిపేట జిల్లా, జనవరి 8, మన వార్త ప్రతినిధి** రోడ్డు సురక్ష అభియాన్ / రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు విజయభాస్కర్, ఉమేష్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ పిఎస్ సిబ్బంది వినూత్న రీతిలో ఆర్ కె – టెడ్డి ఈవెంట్స్ తో కలిసి హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకి సీట్ బెల్ట్ ధరించిన ఫోర్ వీలర్ వాహనదారులకి గులాబీ పువ్వు ను అందిస్తూ వారిని అభినందించడం జరిగింది . అలాగే వాహనదారులకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ హెల్మెట్ ధరించవలెను సీట్ బెల్ట్ ధరించవలెను మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట ప్రకారం నేరమని అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా వాహనాలు నడిపి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు విజయ భాస్కర్, గోపాల్ రెడ్డి, ఉమేష్, మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి మోహన్, కానిస్టేబుల్ శ్రీనివాస్ అఖిల్ ఆర్కే టెడ్డి ఈవెంట్స్ ఆర్గనైజర్ పరుశురాములు అతని సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు కృషి

**మధిర జనవరి8( మన వార్త):** మధిర మండలం కృష్ణాపురంలో ఉన్న గురుకుల బీసీ మరియు ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలను ని గురుకుల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను,(సుశీల



ప్రాంగణం)ని ఎం జె పి టి గర్ల్స్ (భరత్ ప్రాంగణం ) లో పనిచేస్తున్న గురుకుల ఉపాధ్యాయులను నిపి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కలుసుకొని వారికి పి ఆర్ టి యు 2026 నూతన సంవత్సర క్యాలెండర్స్ అందజేసి శు భాకాంక్షలు తెలియజేసినారు. మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి,పోలే సుధాకర్, పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ టి యు కృషి చేస్తుందని పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మంత్రులను కలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలియజేశారు. ఎమ్ ఎల్ సి శ్రీపాల్ రెడ్డి, ప్రాతినిధ్యం మేరకు మైనార్టీ పాఠశాలల టైం టేబుల్ మారిందని అదేవిధంగా బీసీ ఎస్సీ గురుకుల పాఠశాల టైం టేబుల్ కూడా త్వరలోనే మారే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉ పాధ్యాయులకు ని రెండు అంకెలు పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని గురుకుల పాఠశాలలో ప్రత్యేకంగా కేర్ టేకర్, వార్డెన్ లను నియమించి బోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఆ పని నుండి మినహాయించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్,సీనియర్ బాధ్యులు పురం సంగారావు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి,పోలే సుధాకర్,ని గురుకుల పాఠశాల కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం సుష్మ, ఆర్ శ్రావణి, శిరీష, గురుకుల ఉ పాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో పాల్గొనాలని కరపత్రాలు పంపిణీ చేసిన డాక్టర్ నర్ల సురేష్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 8 మన వార్త:**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని డాక్టర్ నర్ల సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక కాలనీల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ పోటీ వివరాలను ప్రజలకు



వివరించారు.నిఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, మహిళలు సంతోషంగా సామూహికంగా ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలను జరుపుకునే ప్రాంతాల్లో అమ్మవారి ఆశీస్సులు అమితంగా ఉ ంటాయని పేర్కొన్నారు. సంప్రదాయ సంస్కృతి పరిరక్షణతో పాటు మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే ఈ ముగ్గుల పోటీ ఉద్దేశమన్నారు.నిఈ పోటీలో పాల్గొనే ప్రతి మహిళకు ప్రోత్సాహ బహుమతి అందజేస్తామని తెలిపారు. అలాగే విజేతలకునిమొదటి బహుమతి: 5,001 ద్వితీయ బహుమతి:3,001 తృతీయ బహుమతి:2,001 చొప్పున చెక్కుల రూపంలో అందజేస్తామని వెల్లడించారు.నిఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సులోచన, సరిత, రమేష్, డప్పు రాజు, వంశీ, శారద, నర్సమ్మ, ఉష తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ ముగ్గుల పోటీ వేదిక: తోట పెంటారెడ్డి ఫంక్షన్ హాల్నితేదీ: 11-01-2026 ఆదివారంనిసమయం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**-పలువురు సమస్యలపై వినతి పత్రం అందజేశారు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 8 మన వార్త:** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మర్యాదపూర్వకంగా కలసి తమ డివిజన్ పరిధిలోని పలు ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు.ముఖ్యంగా చిన్న రాయుని చెరువు, కొత్త చెరువులలో విస్తరించిన వాటర్ హైసింత్ పిచ్చి మొక్కలు ను తొలగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చెరువుల్లో హైసింత్ అధికంగా పెరగడం వల్ల నీరు నిల్వ ఉండి దుర్వాసన ఏర్పడడంతో పాటు దోమల దీని వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.నిఅలాగే డివిజన్‌లో దోమల బెడద తీవ్రంగా పెరిగిందని, తగిన విధంగా ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా చెరువులు, లోతట్టు ప్రాంతాల పరిసరాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.బండబస్తీ సమీపంలో ఉన్న వినియోగంలో లేని నీటి ట్యాంక్ గురించి కూడా ఆమె ప్రస్తావించారు. ఆ నీటి ట్యాంక్ శిథిలావస్థలో ఉ ండి ప్రమాదకరంగా మారిందని, అనవసర కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశం ఉందని పేర్కొంటూ, భద్రతా దృష్ట్యా దానిని తక్షణమే కూల్చివేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ధోబీ ఘాట్‌లో ఉన్న బోరు బావి మరమ్మతులు చేయాలని కోరారు. ఆ బోరు బావి పనిచేయకపోవడంతో అక్కడి ఉతికేవారు తమ జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి అవసరాల దృష్ట్యా వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.నికార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతిని సానుకూలంగా స్పందించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యల కోసం ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.నిఈ సమస్యలు త్వరలోనే పరిష్కారమై డివిజన్ ప్రజలకు ఊరట కలగనుందని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి...



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**రామాయం పేటని జనవరి 8 (మన వార్త ప్రతినిధి )** పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉ పాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ని రామాయంపేట మండలంలోని అక్కన్నపేట్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిపాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, పరీక్షల కోసం తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ని పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, బలహీన విద్యార్థులను గుర్తించి అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.నివిద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపర్చేందుకు రోజువారీ పరీక్షలు నిర్వహించాలని, తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు మెరుగుపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు.నాణ్యమైన మధ్యన భోజనం అందించాలనీ నిర్వాహకులకు సూచించారు.నిఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపీ అబద్ధాలపై బీఆర్ఎస్ ఫైర్

**-ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు రాజకీయ నిరాశకు నిదర్శనం ఢిల్లీ పరమేష్...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 8 మన వార్త:**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై ఎంపీ ఈటెల రాజేందర్‌తో పాటు బీజేపీ నేతలు చేస్తున్న అవాస్తవ ఆరోపణలు రాజకీయ నిరాశకు నిదర్శనమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఢిల్లీ పరమేష్



మండిపడ్డారు.నిఅల్వాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధిని తట్టుకోలేక బీజేపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేలా అబద్ధపు ప్రచారానికి దిగుతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలను బిఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు.నిమల్కాజిగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని పూర్తిగా దాచిపెట్టి విమర్శలు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ నిధులు తీసుకువచ్చి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు.నిఅసత్య ఆరోపణలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న బీజేపీ నాయకులకు బహిరంగ చర్చకు రావాలనే సవాల్ విసిరారు. అభివృద్ధిపై ఆధారాలతో మాట్లాడేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని, ప్రజలే నిజమైన తీర్పు ఇస్తారని ఢిల్లీ పరమేష్ ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నిర్మాణాలను ఫిబ్రవరి 15 లోగా పూర్తిచేయాలి



**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా,జనవరి 8, మన వార్త ప్రతినిధి** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నిర్మాణాలను ఫిబ్రవరి 15 లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.నిగురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఈజీఎస్ పనుల ప్రగతిపై మండలాలు, గ్రామాల వారీగా జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు స్థానికంగా ఉపాధిని కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో వసతులను అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రహదారులు, ఫాంపాండ్, ప్లాంటేషన్, నర్సరీ, ఇంకుడు గుంతలు, ఫారెస్ట్ ట్రంచేస్ తదితర ఎంఎన్ఆర్ఇజీఎస్ పథకంలో చూయించిన అన్ని పనులను పూర్తిచేసి టార్గెట్ ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, అంగన్వాడి భవనాలు ఇతర నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇంకా నిర్మాణం చేపట్టని వాటిని వెంటనే నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు పేమెంట్ త్వరగా వచ్చేలా చూడాలని అన్నారు. అన్ని మండలాల్లో టెక్నికల్ అసిస్టెంట్ల సేవలు వినియోగించుకునేలా రెండు రోజులలో టెక్నికల్ అసిస్టెంట్లను అన్ని మండలాలలో అడ్జస్ట్ చేస్తామని అన్నారు. గ్రామాల వారీగా ఉపాధి హామీ కూలీలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు కచ్చితంగా పని దినాలు కల్పించాలని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పనిచేయాలనే ఉద్దేశం ఉన్నవారే ఎన్ఆర్ఇజీఎస్ సిస్టం లో ఉండాలని అన్నారు. పనిచేయడానికి ఇష్టం లేనివారు వెళ్ళిపోవచ్చు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జెడ్పి సీఈఓ రమేష్, డీపీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో తోట కిష్టమ్మ భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం



**గజ్వేల్ జనవరి 08 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కీర్తి శేషులు తోట భూమలింగం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గజ్వేల్ లో ఘనంగా తోట కిష్టమ్మ, భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ అట్టహాసంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ,నంద బాల శర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని కోరుకుంటూ,కీర్తిశేషులు తోట భూమలింగం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారులు బిక్షపతి వెంకటేశం మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తోట కిష్టమ్మ భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తా అని ముందుకు రావడం అభినందనీయమని అన్నారు, అనంతరం తోట బిక్షపతి మాట్లాడుతూ స్వర్గీయ మా నాన్న జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని మొదటి సేవా కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లు స్టీల్ ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందని రాబోయే కాలంలో నిరుపేదలకు సహాయం చేసే విధంగా ట్రస్ట్ కొనసాగించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్, తోట శ్రీనివాస్, డాక్టర్ నరేష్ బాబు, మనోహర్ యాదవ్, ఆర్యవైశ్య నాయకులు,తోట వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయానికి విరాళం అందజేసిన మల్యాల భద్రయ్య



**గజ్వేల్ జనవరి 08 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయానికి ముందు భాగంలో ఉన్న స్థలం కోసం దాతలు విరాళాలు అందజేస్తున్నారు అందులో భాగంగా గురువారం ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య ఆధ్వర్యంలో 10,116 రూపాయలు విరాళం అందజేశారు, ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి,అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ భూదాన యజ్ఞంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామి ఆలయం ముందు భాగంలో ఉన్న స్థలం కోసం విరాళం అందజేసిన మల్యాల భద్రయ్య వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు,ఆలయానికి విరాళాలు,భూదానం కోసం ఆర్థిక సహాయం ఇచ్చేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, కైలాస ప్రశాంత్,విక్రాంత్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా,హెల్మెట్ ధారణ పై అవగాహన



**సిద్దిపేట జిల్లా, జనవరి 8, మన వార్త ప్రతినిధి** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారి ఎం వి ఐ.శంకర్ నారాయణ,హెల్మెట్ ధారణ పై అవగాహన పెంచేందుకు గురువారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుంచి హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.నిహుస్నాబాద్ పట్టణంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్, ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు.ములుగు గ్రామంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ నేహా, పాఠశాల పిల్లలతో వాకతాన్ నిర్వహించారు. ద్వి చక్ర వాహన ర్యాలీ లో భాగంగా సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలవే అని, అందులో ఎక్కువగా 35 సంవత్సరాల లోపు యువతే ప్రాణాలు కోల్పోతున్నారని ఫలితంగా అటు దేశ అభివృద్ధి లో లో భాగస్వామ్యం అయ్యే యువత నష్టపోవడంతో పాటు వాళ్ల వాళ్ల కుటుంబానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ద్వి చక్రవాహనదారులందరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరిస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. నిహుస్నాబాద్ పట్టణంలో ఆటో ర్యాలీలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్, మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అతివేగంతో వాహనాల నడపొద్దని మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపవద్దని సూచించారు.వాకతాన్ లో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ నేహా, మాట్లాడుతూ రహదారి భద్రతలో యువత యొక్క భాగస్వామ్యం పెంచేందుకు రహదారి నియమ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు వాకతాన్ నిర్వహించామని తెలిపారు.

## గర్భిణీల ఆరోగ్యానికి చిరుధాన్యాల ప్రాధాన్యత: సీడీపీఓ జ్యోతి

**-మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఐ.జి.డి. ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమం...**
**-చిరుధాన్యాలతో తల్లి-బిడ్డ ఆరోగ్యం: ఐటీసీ ఐ.జి.డి స్వాతి...**
**-పోషక చిరుధాన్యాల ప్రాధాన్యత: ఎఫర్ట్ సంస్థ...**

**భద్రాచలం, జనవరి 8:(మన వార్త ప్రతినిధి).** భద్రాచలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐటీసీ ఎమ్.ఎస్.కె - ఐ.జి.డి. మరియు ఎఫర్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గ్రామీణ ప్రాంతాల్లో మాతృ, శిశు సంరక్షణను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఐటీసీ మిషన్ సునెహ్రా కల్- ఐజీడీ స్వచ్ఛంద సంస్థ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా భద్రాచలం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల పోషకాహార అవగాహనను పెంచి, తల్లి-బిడ్డ ఆరోగ్యాన్ని రక్షించే విధంగా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి పోషకాల ప్రయోజనాలు, చిరుధాన్యాలు (మిల్లెట్స్), ఆకుకూరల ప్రయోజనాలు గురించి గర్భిణీలకు వివరించారు. ఐజీడీ సంస్థ నుండి స్వాతి చిరుధాన్యాల ప్రయోజనాలు, చిరుధాన్యాల్లోని ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు రక్తపోటు నియంత్రణ, ఎముకల బలం, జీర్ణక్రియ మెరుగుపరుస్తాయని మరియు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, గర్భిణీలు డెలివరీ అయ్యేవరకు సమతుల పౌష్టికాహారం తల్లి-బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుతుంది" అని, ఆసుపత్రిలోనే డెలివరీ అయితే తల్లిపిల్లల మరణాలు తగ్గుతాయని తెలిపారు.నిఐసీడిఎస్ మరియు ఐజీడి గర్భిణీలకు సామూహిక శ్రీమంతం చేయుట జరిగినది. గర్భిణీలకు పోషకాహార సామగ్రి, చిరుధాన్యాలు, ఆకుకూరలు సీడీపీఓ జ్యోతి, ఐ.జి.డి స్వాతి మరియు ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్లు పంపిణీ చేశారు.నిఈ కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి, సూపరవైజర్లు రాజేశ్వరి, సౌమ్య, షహన, సుశీల, చంద్రకళ, ఐ.జి.డి. సంస్థ స్వాతి, ప్రమీల, ప్రశాంతి, ఎఫర్ట్ సంస్థ టి.ఎస్.ఎస్ సుబ్రహ్మణ్యం, సురేష్, గోపీ, నరసింహ, మౌనిక, లీలా, లావణ్య, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా అవగాహన కల్పించిన పోలీసులు....



**చిన్న శంకరంపేట జనవరి 8 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపుడి మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు విద్యార్థులకు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలను వ్యతిరేక మార్గంలో నడపకూడదని, యువకులు చదువుతోపాటు క్రీడలపై మొగ్గుచూపాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి స్నేహ సంబంధాలు పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్, నర్సింలు, పోలీస్ సిబ్బంది శ్యాం కుమార్, ప్రవీణ్,హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై తిరువీధుల్లో రంగనాథ స్వామి

**శ్రీరంగాపురం జనవరి 8 : (మన వార్త ప్రతినిధి)** వైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాల్లో భాగంగా చివరి రోజు రంగనాథ స్వామిని గరుడ వాహనంపై తిరువీధుల్లో ఊరేగింపు చేయడం



జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి మొదలుకొని పది రోజులపాటు అధ్యయనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని,ఈ సంవత్సరం కూడా అలాగే ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు.గురువారంతో అధ్యయనోత్సవాలు ముగిసాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కనయ్యాచార్యులు,గోవిందాచార్యులు,కిట్టుస్వామి,ఆలయ సిబ్బంది మహేష్,రంగస్వామి,గోపాల్,కృష్ణయ్య మరియు మత్స్యకారులు,భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం సంగం వెంకట పుల్లయ్య ఎమ్.వి.ఐ.

**భద్రాచలం, జనవరి 8: (మన వార్త ప్రతినిధి).** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య ఎమ్.వి.ఐ.నిమాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వాడాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వాడటం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారాయని స్పష్టం చేశారు. ప్రమాదాల్లో బాధితులకు సహాయం చేసే 'గుడ్ సమారిటన్‌లను' గౌరవించి, ప్రోత్సహించాలని ఆయన కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.



పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్‌లపై స్పెషల్ డ్రైవ్ భద్రాచలం కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్‌ల వాడకం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ. బి. రాజశేఖర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సాహసంలో రియల్ స్టంట్ మాస్టర్ రమేష్ రాజా



**మంచిర్యాల, జనవరి 08 (మన వార్త ప్రతినిధి):** సాహసమె తన ఊపిరిగా బ్రతుకుతు గెలుపు కోసం కఠోర సాధన సాహసాలు, స్టంట్ విన్యాసాలు చేస్తూ ఉడుకు రక్తం ఉరిమే ఉత్సాహం ప్రపంచం గుర్తించేలా ఏదైనా సాధించాలనే తపన ఆ యువకున్ని మార్షల్ ఆర్ట్స్ వైపు మళ్ళించి బాల్యం నుంచి కరాటే కుంగ్-పూ విద్యలు బ్రూస్లీ సినిమాలు చూస్తూ మార్షల్ ఆర్ట్స్ యుద్ధ విద్యలు 15, సంవత్సరాల నుండి నేర్చుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరు ఉండాలని ప్రాణానికి తెగించి ఎన్నో సాహస విన్యాసాలు చేస్తూ ఎన్నో విజయాలు ఎన్నో అవార్డ్స్ బహుమతులు సాధిస్తూ, జాతీయ అంతర్జాతీయ పోటీల్లో బహుమతులు సాధిస్తూ, రేయి పగలు కష్టపడుతూ గిన్నిస్ రికార్డు అచీవ్ మెంట్ అవార్డ్ కి ఎంపికయ్యాడు అదేవిధంగా ఒలంపిక్ స్థాయిలో గొప్ప సాహసం చేసి ఇండియన్ రికార్డు సాధించాలని ఎంతో కష్టపడుతున్నా సరైన ప్రోత్సాహం లేదు ఎవరైనా ఆర్థికంగా సహాయం అందిస్తే బాగుంటుంది. ఎన్నో రికార్డ్స్ సాధిస్తూ తెలంగాణ రికార్డ్స్ వరల్డ్ బుక్ రికార్డ్స్. జూనియర్స్ రికార్డ్ ఛాంపియన్ రికార్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియన్ టాలెంట్స్ రికార్డ్ ఇంటర్ నేషనల్ వరల్డ్ బుక్ రికార్డ్స్ బెస్ట్ అవార్డ్స్ తెలంగాణ రియల్ సాహస వీరుడు స్ట్రాంగ్ పెన్ అవార్డ్స్ జాతీయ అవార్డ్స్. గిన్నిస్ రికార్డ్ కోసం అద్భుత సాహసాలు చేస్తున్న రియల్ హీరో గాజు ముక్కలపై చేతులుంచి దానిపై నుండి టెంపో బస్సు ట్రాక్టర్లు పోనివ్వడం కాళ్ళపై నుండి వ్యాన్లు ట్రాక్టర్లు పొట్ట పై నుండి ట్రాక్టర్లు పోనివ్వడం మోకాళ్ళపై వ్యాన్లు పోనివ్వడం తలతో 20 కేజీల ఐస్ గడ్డలను పగలగొట్టడం చాతిపై 100 కేజీల బండను పగలగొట్టడం వెనుకకు వంగి పొట్టపై 70 కేజీల బండను పగలగొట్టడం వ్యాన్ పై నుంచి లాంగ్ జంప్స్ స్పంట్స్ చేయడం కండ్లకు గంతలు కట్టి నాన్ చాక్ ఫైట్స్ చేయడం కత్తిసాము కర్రసాము ట్రిబుల్ నాన్ చాక్ చేయడం కిక్స్ తో సిమెంట్ ఇటుకలు పగలగొట్టడం తలకిందులుగా నడుస్తూ గాజుపెంకులను పగలగొట్టడం బ్రేకింగ్స్ సాహసాలు చేయడం ఒకే దెబ్బతో కొబ్బరికాయను పగలగొట్టడం బ్రూస్లీ మార్షల్ ఆర్ట్స్ క్లబ్ స్థాపించాలని కోరిక వయస్సుతో సంబంధం లేకుండా అన్ని రకాల యుద్ధ కళల ప్రదర్శన ఉంటుందని ఎవరైనా వెరైటీ సాహసాలు స్పంట్స్ జమ్నాస్టిక్స్ నాన్ చాక్ ఫైటిస్ బైక్ స్పంట్స్ భారీ సాహస ప్రదర్శన చేయాలని కోరిక ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరు కరాటే కుంగ్- పూ విద్యలు నేర్చుకొని పిరికితనం విడిచి ధైర్యంగా బతుకడం నేర్చుకుంటే జీవితంలో అనుకున్నది సాధిస్తారని రమేష్ రాజా తెలిపారు.

## పదవ తరగతి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మంచిర్యాల, జనవరి 08 (మన వార్త ప్రతినిధి):** పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో జిల్లా



విద్యాధికారి ఎన్ యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 మార్చ్ నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హోటల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏసిజిఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకుక్రీడలుఎంతోదోహదపడతాయి



**కల్వకుర్తి జనవరి 8 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్‌నినికడ్తాల్ మండలం వాసుదేవపూర్ గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక సర్పంచ్ మాజీ సర్పంచుల తో కలిసి ప్రారంభించిన మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. వాసుదేవపూర్ గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ స్థానిక సర్పంచ్ రమేష్ తోకలిసి హాజరై, పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ యువత కోరిక మేరకు స్వయంగా క్రికెట్ ఆడి, క్రీడాకారుల్లో ఉత్సాహంనింపారు.ఆటలు,క్రీడలతో ప్రతిఒక్కరుశారీరకదారుఢ్యం,మానసఉల్లాసంపొందుతారని,ఆత్మస్థైర్యంహొపెంపొందుతుందని తెలిపారు. నాయకత్వలక్షణాలు,స్నేహభావంఅలవాడతాయని,పనిలో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్ ఉప సర్పంచ్ రామకృష్ణ మాజీ సర్పంచులు నరేందర్ నాయక్ లచ్చిరాం నాయక్ రాములు నాయక్ నాయకులు విటల్ గోపి రవి రమేష్ పాండు శివ కృష్ణ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారత ఉజ్వల సమాజ నిర్మాణానికి మణిహారం



**-ఎంపీడీఓ మనోహర్ రెడ్డి...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండని (మన వార్త ) జనవరి 8** దేశ అభివృద్ధిలో మహిళా సాధికారత కీలకపాత్ర పోషిస్తుందని, జనాభాలో సగభాగం ఉండే స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తూ, కుటుంబం నుంచి ప్రభుత్వం వరకు అంతటా క్రియాశీలక భాగస్వాములుగా మారినప్పుడే స్థిరమైన, సుసంపన్నమైన సమాజం ఆవిర్భవిస్తుందని మహిళా సాధికారత ఉజ్వల సమాజ నిర్మాణానికి మణిహారమని సిరికొండ మండల అభివృద్ధి అధికారి కె. ఆర్. మనోహర్ రెడ్డి అన్నారు. సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోహొ భారత దేశ తొలి మహిళాహొహొ ఉపాధ్యాయిని, సామజిక శాస్త్ర వేత్తహొ మాత సావిత్రిబాయి పూలె 195వ జయంతిని పురస్కరించుకొనిహొ సత్యశోధక్ ఉత్తమ మహిళా ఉద్యోగిని అవార్డుకు ఎంపికైనా సిరికొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్(ఎ. పి. యం.) యం. సువర్ణ మరియు చిన్న వాల్గోట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ. శరణ్య లకు గురువారం సత్యశోధక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తో కలిసి సత్కరించడమైనది. తదనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు, విద్య, సమాజ అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలె, సావిత్రి బాయి పూలె దంపతుల త్యాగం మరువలేనిదన్నారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు.ఉద్యోగుల తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని, నిబద్ధతతో చేసిన పనికి సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. సాల్మన్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు యం. బాలయ్య సత్యశోధక్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఉత్తమ సేవలతో ఎన్నో అవార్డులను సాధించింది



**కల్వకుర్తి. జనవరి 8. మన వార్త ప్రతినిధి.** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా బాధ్యతలు స్వీకరించిన జూలూరు రమేష్ బాబులినినినివాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ సర్వీసెస్ గా జూలూరు రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు నుండి నియామక పత్రం అందుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవలనుబలోపేతం చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు అందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతామన్నారు. వివిధ దేశాలతో పాటు దేశంలోనివివిధప్రాంతాలలోసేవలుకొనసాగుతున్నవి అని చెప్పారు. ఎన్నో అవార్డులు సాధించి సేవలకు వన్నెతెచ్చిన ఘనత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ది అని ఆయన అన్నారు. సైనికుల సంక్షేమం నిధి కోసం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు 25 లక్షల చెక్కు అందించామన్నారు. ఈ సంవత్సరం నూతనఅధ్యక్షునిఆధ్వర్యంలోవిభిన్నకార్యక్రమాలుచేపట్టిసామాజికసేవాకార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లి మరిన్ని అవార్డులు సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం పనిచేస్తామని జూలూరు రమేష్ బాబు, రాజేశ్వరి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా రమేష్ బాబు దంపతులను శాలువాలతో పలువురు ఘనంగా సత్కరించారు.

## సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8 (మనవార్త ప్రతినిధి )** కొత్తగూడెం తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు



మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు 19 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 24 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణి రక్షించడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి ఐ ఎన్ టి యు సి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన అశాంతితో గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్ మంగీలాల్ కూసన వీరభద్రం ప్రభాకర్ రెడ్డి సదానందం 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఐలి శ్రీనివాస్ నాగెల్లి సాంబయ్య మల్రాజు శ్రీనివాసరావు మేడిపల్లి సంపత్ బండి రమేష్ బడితల సమ్మయ్య నాగెల్లి వెంకటేశ్వర్లు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాసరావు జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్ఐ శ్రీకాంత్



**హనుమకొండ, జనవరి 8 మన వార్త ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కె యూ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్సై శ్రీకాంత్ ఏసీబీ అధికారులకు చిక్కాడు పేకాట కేసులో నిందితుడికి సానుకూలంగా వ్యవహరించేందుకు గాను రు. 15,000 వెల లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న సమయంలో హనుమకొండ జిల్లా ఎసిబి అధికారులు ఎస్ఐ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పేకాట కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని వేధిస్తూ కేసును మూసివేయాలంటే డబ్బులు ఇవ్వాలని ఎస్ఐ శ్రీకాంత్ అడిగినట్లు సమాచారం. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం పట్టుకున్నారు. ఎస్సై శ్రీకాంత్ రూ. 15000 లంచం తీసుకుంటున్న సమయం లో ఏసీబీ అధికాలు దాడి చేసి ఆయనను పట్టుకున్నారు. ఘటనకు సంబంధించిన కేసు వివరాలను నమోదు చేసి. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



**సిద్దిపేట జిల్లా, జనవరి 8, మన వార్త ప్రతినిధి** ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు అతిధి మర్యాదలతో, పసుపు కుంకుమలు చీర, తాంబూలాలతో సంప్రదాయ సత్కారం, గురువారం ఎర్రవెల్లి నివాసంలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను కలిసిన మంత్రులు కొండా సురేఖ, దనసరి సీతక్క మరికొద్ది రోజుల్లో, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా, జాతరను సందర్శించాల్సిందిగా కోరుతూ కేసీఆర్,ని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు..

## మత్తు కంటే గౌరవప్రద జీవితం ఇచ్చే ఆనందం ఎక్కువ: న్యాయమూర్తి పి. శివనాయక్




**భద్రాచలం, జనవరి 8:(మన వార్త ప్రతినిధి ).** తాత్కాలిక మత్తు కలిగించే ఆనందం కంటే, సమాజంలో గౌరవప్రదమైన జీవితం ఇచ్చే ఆనందం కోటి రెట్లు గొప్పదని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. శివనాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ నిర్వహించిన మత్తుమందుల అవగాహన, న్యాయ అవగాహన, ఆరోగ్య సంక్షేమ మార్గనిర్దేశ పథకం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించి ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా, స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వల్ల సంభవించే అనర్థాలపై వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. జాన్ మిల్టన్, భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దుర్గ భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదానం, న్యాయవాది తిరుమలరావు, డాక్టర్ ఎం. కిరణ్ కుమార్, బి. సుధాకర్ రావు, అధ్యాపకులు ఎన్. హిమజ, కపిలభారతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురంలో మద్యానికి ఇక చెక్..



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల. జనవరి 08.( మన వార్త ప్రతినిధి).** చర్ల మండలం లింగాపురంలో మద్యం మత్తులో యువత.. తల్లిదండ్రుల బాధలు ఆ దేవుడే తీర్చునా?....., తల్లిదండ్రుల ఆవేదన. చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీలో అనేక సంవత్సరాలుగా యువత మద్యానికి బానిసలుగా మారి కుటుంబాలను కష్టాల్లో ముంచుతున్నారు. కడుపు నిండా తిండి లేక, కళ్ళు నిండా నిద్ర లేక.. తల్లిదండ్రులను తిట్టి, కొట్టి, బెదిరించి డబ్బులు లాగుకునే పరిస్థితి. ఇలా కొనసాగితే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని గ్రామ పంచాయతీ నాయకత్వం హెచ్చరించింది. గ్రామంలో మార్పు తీసుకురావాలంటే మద్యం నిషేధం తప్పనిసరి అని సర్పంచ్ మంగ, ఉపసర్పంచ్ మహాలక్ష్మి స్పష్టం చేశారు. వార్డు సభ్యులు పూజారి దివ్య, పుణ్యం వరలక్ష్మి, గొప్ప లీల, మొడియం లావణ్య, దేవరకొండ సాయికుమార్, తోటపల్లి పార్వతి సహా గ్రామస్తుల సహకారంతో కిరాణా షాపుల్లో మద్యం అమ్మకాలు పూర్తిగా ఆపనున్నారు. "మద్యం బాబులు ఇకనైనా మత్తు మత్తుల నుండి బయటపడండి. నీ కుటుంబానికి నువ్వే దిక్కు. నీ పద్ధతిలో మార్పు రావాలి. కుటుంబం బాగుండాలంటే మద్యం జోలికి పోకు" అంటూ సర్పంచ్ మంగ పిలుపునిచ్చారు. గ్రామంలో మద్యం తాగి ఎంతోమంది ప్రాణాలు మధ్యలోనే గాలిలో కలిసిపోతున్నాయి. కిరాణా షాపుల్లో మద్యం అమ్మడం వల్ల ఎన్నో కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతోందని "మద్యాన్ని ఆపండి, లేకపోతే తప్పు మీకే జరుగుతుంది. జాగ్రత్త!" అంటూ ఉపసర్పంచ్ పూణెం మహాలక్ష్మి హెచ్చరించారు. లింగాపురం గ్రామ పంచాయతీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తుల సంయుక్త సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే మద్యం అమ్మకాలు పూర్తిగా బంద్ చేసి గ్రామాన్ని మద్యరహితంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**-తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి...**

**మంచిర్యాల, జనవరి 08 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలలో ఉన్న అనేక కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన కులాలు అయిన డిఎన్టి లకు కార్పోరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం బాధాకరమని, దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సంచార కులాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, ఈ కులాలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మచ్చుకైన అవకాశాలు వచ్చినా సందర్భం లేదని తెలిపారు. పొట్టకూటికోసం నానా అవస్థలతో సంచార జీవితాన్ని గడుపుతున్న కులాలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సంచార జాతుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, బీసీ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్ భీంసేన్, షలిమెల అంజయ్య, రామగిరి రాజన్న చారి, ధర్మాజీ మల్లేష్, వేముల అశోక్, అంకం సతీష్, పంపరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సీ సంతోష్ యువతకు ఆదర్శం వంగపల్లి అంజయ్య స్వామి



**-శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత...**

**గజ్వేల్ జనవరి 08 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం బి ఆర్ ఎస్ యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ను సన్మానించిన ఆధ్యాతిక వేత్త వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని వారికి అండగా ఉంటూ, సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎన్ సీ సంతోష్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని తెలిపారు అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం,వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం,వివిధ ప్రత్యేక పూజలు,1 - 02 - 2026 ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

## వ్యవసాయ భూమిలో రైతు హఠాన్మరణం



**-ఆలస్యంగా వెలుగులోకి విషాదంలో గ్రామస్తులు...**

**పెబ్బేరు.జనవరి08(మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు వ్యవసాయ భూమిలో వరినారు పోసేక్రమంలో, మడి రొప్పుతూ రైతు నాగేంద్రం గౌడు హఠాన్మరణం పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన బుచ్చన్న గౌడ్ కుమారుడు నాగేంద్రం గౌడు(45) మంగళవారం సాయంత్రం తన సొంత వ్యవసాయ భూమి లో అకస్మాత్తుగా మృతి చెందారు. ఉదయం ట్రాక్టర్ మడి వేయగా వరితుకం పోయటంకోసం, కాడెద్దులతో మద్యాహ్నం నుండి మడి వేసారు. సాయంత్రం ఒకే ఎద్దు గ్రామానికి రావటంతో ఏమైంది అని ఆతృత పడిన గ్రామస్తులు, నాగేంద్రం గౌడు అచేతనంగా పడి ఉండటం గమనించారు. ప్రైవేట్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ సంఘటన తో గ్రామంలోవిషాద ఛాయలు అలుముకున్నాయి.

## మాయావతి జన్మదిన బహిరంగ సభ ను విజయవంతం చేయండి

**-బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం...**

**మంచిర్యాల, జనవరి 08 (మన వార్త ప్రతినిధి):** జనవరి 15న మాయావతి జన్మదినం సందర్భంగా జన్ కళ్యాణ్ కారి దివస్



బహిరంగ సభ ను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని నీలకంటేశ్వర ఆస్పత్రిలో జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర కోఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ప్రకటించారు. పట్టణ కమిటీ లను, వార్డ్ కమిటీ లను ఏర్పాటు వేయాలని తెలిపారు. బహుజన ఉద్యమ బలోపేతం కోసం ప్రజల నుండి విరాళాలు సేకరించాలని కార్యకర్తల ను కోరారు. జనవరి 15న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 70వ జన్మదినం సందర్భంగా జోన్ స్థాయి లో నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ కు జిల్లా నుండి ఎక్కువ జన సమీకరణ చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షులు బొల్లి నరేష్, గాజుల శంకర్, ఎండి మాతిన్ ఖాన్, రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ



**శంకరపట్నం,జనవరి08(మనవార్త ప్రతినిధి)** మొలంగూర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి గట్టు బిక్షపతి తాను చదువుకున్న పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి,పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు,గ్రామానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో పరీక్ష ప్యాడ్లు పెన్నులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని గట్టు బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీరజ,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు దేశ్ ముఖ్, గ్రామ యువకులు కన్నం అనిల్,ఎండి ఇంతియాజ్ బేగ్,పాఠశాల సీఆర్పి మహేష్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, జనవరి 08 (మన వార్త ప్రతినిధి):**జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రైతు వేషాధారణలో కూరగాయలను అమ్ముతు వివిధ కూరగాయలను పండించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.



ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఓ రాజేష్ మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతును గౌరవించడం అందరి బాధ్యత అని, తినే తిండి వెనక రైతు పడే కష్టం మర్చిపోకూడదని తెలిపారు. వృత్తులన్నిటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని, అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున రైతులందరికి ఎప్పటికీ ఋణపడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సతీష్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు సౌజన్య, పల్లవి, ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు, తదితరులు నిపాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలి

**శంకరపట్నం:-జనవరి08(మనవార్త ప్రతినిధి)** సంక్రాంతి పండుగను తెలుగు సాంప్రదాయ పద్ధతుల్లో కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో ఘనంగా జరుపుకోవాలని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ,,సంప్రదాయ పద్ధతుల్లో ఎలా జరుపుకోవాలో విద్యార్థుల కనులకు కట్టినట్లు పండుగను ఘనంగా జరుపుకున్నాం అన్నారు. నూతన వస్త్రాలతో విద్యార్థినీ విద్యార్థులు,రంగవల్లులు,గాలిపటం ఎగురవేత,భోగిమంటలు,కార్యక్రమాలు అన్ని సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఇదే పద్ధతుల్లో రాబోయే పండుగను జరుపుకోవాలని విద్యార్థులను కోరారు. సంబరాల ముస్తాబులో ఉపాధ్యాయ బృందం కృషిని ప్రశంసించారు. సంబరాల్లో భాగంగా విద్యార్థినులు రంగవల్లులతో పాఠశాలను ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు,అరటి ఆకులు కొబ్బరి మట్టలతో పాఠశాల ముంగిళ్లు పండుగ వాతావరణంతో కళకళలాడాయి. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ పద్ధతుల్లో వస్త్రధారణతో



## గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ జనవరి 08 (మన వార్త)** గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..నిగురువారం వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లాశ్రీ కృష్ణ బలరామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన యాదవ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..నిజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు..నిప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు అభినందించారు.. ప్రజలు పలు సందర్భాల్లో ప్రశ్నించే గొంతుకలకు అవకాశం ఇస్తున్నారని అందులో భాగంగా నేడు మీరందరూ గెలిచి రావడం జరిగింది అన్నారు...నినేడు జరిగే సన్మానం మీపై మరింత బాధ్యత పెంచుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు పోవాలని అన్నారు..నిఅనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.. కులం ఒక బలం బలగం అని ఇతర కులాలను కలుపుతూ ముందుకు పోవాలన్నారు..నిమొన్నటి ఎన్నికల్లో చాలామంది బీసీ బిడ్డలు జనరల్ స్థానాల్లో ఎన్నికవ్వడం శుభ పరిణామం అన్నారు.. రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ఢిల్లీ నుంచి నిధులు నేరుగా పల్లెల్లోకి వచ్చేలా చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేశారని తెలిపారు.. నిగత పాలకులు ప్రజల మద్దతుతో గెలిచి మన ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని వేములవాడ వెనుకబాటుతనానికి కారణం అయ్యారని పేర్కొన్నారు...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు... నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారునిపట్టణంలో 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు రోడ్డు పనులు, 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు..నినియాదవులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. నా గెలుపులో సైతం యాదవులు క్రీయశీలంగా పనిచేశారన్నారు. యాదవుల సభ్యులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి సంతోష్ యాదవ్, జెకె యాదవ్, సంఘ స్వామి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, తిరుపతి బాబు యాదవ్, సిర్రం ప్రసాద్ యాదవ్, మామిండ్ల పర్శరాములు యాదవ్, కాశవేని మహేష్, మల్లేశం, సత్తయ్య యాదవ్, జక్కుల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరం కార్యవర్గం ఎన్నిక



**-మండల అధ్యక్షునిగా చిగురు నరేష్ ఏకగ్రీవం...**

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్,జనవరి 08:-** ఎన్నుకోవటకు సమావేశం ఏర్పాటు చేసుకుని ఏకగ్రీవంగా ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముస్తాబాద్: మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్ (బంధనకల్ )నిఉపాధ్యక్షుడు : భూక్య రాజనాయక్ (మొర్రపూర్)నికార్యదర్శి : మచేటి లక్ష్మణ్ (చిప్పలపల్లి) సంయుక్త కార్యదర్శి: పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ పోతుగల్ కోశాధికారి : పెండ్యాల్ల మహిపాల్ రెడ్డి కొండాపూర్నికార్యవర్గ సభ్యులు బొమ్మేన ఆంజనేయులు,భూక్యా సరిత రాజ్ నాయుక్, కోటగిరి ఎల్లవ్వ ఏల్లయ్య,దోనుకుల రాజ మల్లవ్వ కర్ణాకర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు,పార్టీ నాయకులు వెంకట నర్సింగ రావు, దేవయ్య, మాజీ ఉమ్మడి జిల్లా కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్,మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి,మాజీ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి,నవాజ్,వంగురి దిలీప్,వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో ఇబ్బందులు రావద్దు

**రాజన్న సిరిసిల్ల, జనవరి - 08 (మన వార్త)** జిల్లాలో ఎరువుల కొరత లేదని, పంపిణీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలన, జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 1,87,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు అవుతున్నాయని, దానికి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటిదాకా 13 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని వెల్లడించారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా ఇబ్బందులు రాకుండా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల పార్కులో నిల్వ చేశామని వెల్లడించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు తెప్పిస్తున్నామని వివరించారు. పీ ఏ సీ ఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు నిఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని, రిజిస్టర్లలో పట్టాదారు పాసుపుస్తకం రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ ల వద్ద రైతుల కోసం షామియానా ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. నిటాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలినిజిల్లాలో ఎరువుల పంపిణీ, నిలువలు తదితర అంశాలను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మండల, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయి టీమ్ లో కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, డి ఆర్ డి ఓ, మార్క్ ఫెడ్ డీఎం తదితరులు ఉంటారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అలాగే మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీమ్ లో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ ఉంటారని వెల్లడించారు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం తమ పరిధిలోని రెండు షాపులను రోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఆయా షాపులలో ఉదయం స్టాక్ నిలువలు, రాత్రి స్టాక్ నిలువల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ప్రస్తుతం రిజిస్టర్ లో స్టాక్ నిలువలు దుకాణంలో నిలువలు పరిశీలించాలని ఆదేశించారు. ఏమైనా తేడాలు ఉంటే మండల వ్యవసాయ అధికారి ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎరువుల దుకాణాల వద్ద రద్దీని నియంత్రించాలని, ఎరువుల కొరత ఉందని చేసే అసత్య ప్రచారాలను నియంత్రించాలని సూచించారు.నిఎరువులు వ్యవసాయానికి వినియోగించేలా చూడాలని, పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు వాడకుండా పర్యవేక్షించాలని టాస్క్ ఫోర్స్ టీంలకు ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. అనవసర ఆందోళనలు, అసత్య ప్రచారాలు చేసే వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సరైన లైసెన్స్ లేకుండా ఎరువుల విక్రయాలు, నకిలీ యూరియా విక్రయాల పై దృష్టి సారించాలని సూచించారు. నికార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ,నితదితరులు పాల్గొన్నారు.



## బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్నిచందుర్తి తహసీల్ కార్యాలయంలో సమావేశం...**

**చందుర్తి, జనవరి - 08 (మన వార్త)** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ జాబితా తో బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు)తమ పరిధిలోని ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. నిభారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ తదితర అంశాలపై చందుర్తి తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్ఓలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. ఎస్.ఎస్.ఆర్ 2025 జాబితాలో 40 ఏళ్ళ కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో మ్యాపింగ్ బూత్ స్థాయిలో పూర్తి చేయాలని, రెండు జాబితాలో ఉన్న కామన్ వ్యక్తులకు ఎస్.ఐ.ఆర్ 2025 వర్తించదని తెలిపారు. నిఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో పోల్చి చూసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు.నిస్టేడియం నిర్మాణ స్థలం పరిశీలననిచందుర్తి మండలంలోని మూడపల్లిలో మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఎకరాలు కేటాయించారని అధికారులను ఆరా తీయగా, మొత్తం ఆరు ఎకరాలు కేటాయించారని అదనపు కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు.నిపరిశీలనలో తహసీల్దార్ భూపతి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**రాజన్న సిరిసిల్ల, జనవరి 08 (మన వార్త)**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.నివార్డ్ లోని బడుగు లక్ష్మి, బడుగు బాబు సునీత, కత్తెర లక్ష్మి, బడుగు ప్రియాంక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా ఇంచార్జి కలెక్టర్ వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు. ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ సహాయం అందుతుందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, వాటిలో 554 ఇండ్లకు ముగ్గు పోశారని, 461 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్, 326 గోడల లెవెల్ లో, 250 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లలో ఈ నెలలో 100 పూర్తి చేసి, గృహ ప్రవేశానిక్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు.నిపరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**తంగళ్ళపల్లి, జనవరి - 08 (మన వార్త)**రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల




సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో రవాణా శాఖా ఆద్వర్యంలో డ్రైవర్లు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రోడ్డు భద్రతా.. బాధ్యత.. ప్రమాదాల నివారణ పై పాటలు ఆలపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, డ్రైవర్లు, స్కూల్ విద్యార్థులు రహదారి ప్రతిజ్ఞ చేశారు.నిఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 268 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఎక్కడైనా ఆసుపత్రికి వెళ్తే రోడ్డు ప్రమాద బాధితులే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేననీ, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్ళాలని సూచించారు. తమ కుటుంబ, పిల్లల బాద్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిములేటర్ పై ఎస్పీ కూర్చుని దాని వినియోగం తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన ఇంజిన్, ఇతర వాహనాల విడిభాగాల వినియోగం తదితర దుర్గె మురుగన్ వివరించారు. ఇక్కడ ఎందరికి ట్రైనింగ్ ఇవ్వవచ్చు,, ఉపయోగాలు తదితర అంశాలు ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.నికార్యక్రమంలో జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మన్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాశ్ రావు, శ్రీనివాస్, ఎంవీఐ వంశీధర్, ఏ ఎంవీఐలు రజనీ దేవి, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి శ్రీ చైతన్య స్కూల్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న తుంగతుర్తి రవి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 8, మనవార్త.** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్9వ డివిజన్ మేడిపల్లిలోని పర్వతాపూర్ ప్రాంతంలో శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నిఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్న వయస్సులోనే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కలిగితే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వారి ఆలోచనా విధానం ప్రశంసనీయమని పేర్కొంటూ, ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, యాసారం నాగేష్, కపిల్, శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ పర్వతపూర్ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ వా.రమేష్ బాబు, నారపల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ వెంకటేష్ యాదవ్, అకాడమిక్ ఇంచార్జి విశాల్ మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి పార్టీకై అధ్యయన కమిటీ ఏర్పాటు



**-బీసీ కమిటీ సభ్యునిగా గౌరిగే నర్సింహా కురుమ...**


**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 8, మనవార్త.** తెలంగాణలో మరో కొత్త పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. అందులో భాగంగా సుమారు 100 మందితో 30 విభాగాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలు పది రోజులలో స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వాలి అందులో భాగంగా బీసీ విభాగంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన గౌరిగే నరసింహ కురుమ జీఎన్ కే సభ్యునిగా అవకాశం కల్పించగా...కమిటీ సభ్యులుగా కోల శ్రీనివాస్, ఉడుతవారి సురేష్ గౌడ్, బండారి లావణ్య, తడిగొప్పల మల్లేష్,బండోజు మంజుల చారి లకు అవకాశం కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా గౌరిగే నరసింహ కురుమ మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు కవితక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ బీసీలకు న్యాయం చేసి, బీసీలందరూ పార్టీని ఆదరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## తిరుమల తిరుపతిని తలపించిన వెంకన్న దేవాలయం..



**జమ్మికుంట, జనవరి 08( మన వార్త (ప్రతినిధి):**కన్నుల పండుగగా సహస్ర దీపాలంకరణ మహోత్సవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగింది.నిధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణం వెంకటాద్రి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం తిరుమల తిరుపతి దేవస్థానము లో నిర్వహించబడే విధంగా సహస్ర దీపాలంకరణ,ఉంజల సేవా కార్యక్రమం మొదటిసారిగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.వేకువజాము భక్తులు దేవాలయానికి వెళ్ళి భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించారు.ఆలయ అర్చకులు వేదమంత్రోచరణతో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను శ్రీదేవి,భూదేవి సహితంగా ఊయలలో కుర్చోబెట్టి ఊయలాడించే ఒక ప్రత్యేకమైన సేవా ఉంజల్ కార్యక్రమం నిర్వహించారు.భక్తులు ఉంజల సేవలో పాల్గొని పరవశం పొందారు.ఈ కార్యక్రమాన్ని భక్తులు తిలకించి తరించారు. ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.


## చీకట్లో 23 వ వార్డు...



**జమ్మికుంట, జనవరి 08( మన వార్త (ప్రతినిధి):**పట్టణంలోని 23వ వార్డులో వీది దీపాలు వెలగక వాడ చీకటి మయమైంది. స్థానిక వార్డు ప్రజలు మాట్లాడుతూ చాలా రోజుల నుండి వీధి దీపాలు వెలగడం లేదని, పిల్లలు,వృద్దులు చీకటైతే బయటికి రావాలంటే ఇబ్బందికర పరిస్తితులు ఉన్నాయాని అన్నారు.చీకట్లో ప్రయాణం చేసే వాహనదారులు నానా తిప్పలు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు,వాహనదారులు భయపడుతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు సరిచేయాలని కోరుతున్నారు.

## హుజూరాబాద్ లో హాట్ టాపిక్ గా మారుతోంది డంపింగ్ యార్డ్ ఏర్పాటు..

**-హుజురాబాద్ నియోజవర్గంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పైన సబ్బని వెంకట్ ముందడుగు...**
**-త్వరలోనే ఆయన సారథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు , ప్రజాసంఘాలతో అఖిల పక్షం ఏర్పాటు...**
**-డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై మున్సిపల్ శాఖ మంత్రిని కలిసే యోచన , సానుకూల స్పందన రాకపోతే , హైకోర్ట్ కు వెళ్లే ఆలోచనలో సబ్బని వెంకట్...**



**జమ్మికుంట/హుజూరాబాద్,జనవరి08( మన వార్త (ప్రతినిధి):** హుజురాబాద్ నియోజవర్గంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పైన సబ్బని వెంకట్ ముందడుగు నిగత కొన్ని నెలలుగా సామాజిక వేత్తలు , ప్రజా సంఘాల, స్థానిక ప్రజానీకం ద్వారా ఉత్పన్నమవున్న సమస్య , హుజురాబాద్ నియోజకవర్గంలో , సిర్సపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ఏర్పాటు. మొదట్లో అంతగా ప్రాముఖ్యత లేని అంశంగా మొదలైన ప్రజాపోరాటం, సబ్బని వెంకట్ అడుగుతో అకస్మాత్తుగా రాష్ట్రం,నియోజకవర్గం లలో ప్రధాన అంశంగా మారింది. ఆయన ఎమ్మెల్సీ కోదండరాం ను ఇంటికి బోజనానికి పిలిచి ,ఈ అంశం పైన ప్రెస్ మీట్ పెట్టి మరి మాట్లాడించారు.సబ్బని వెంకట్ కూడా మాట్లాడడంతో ఇక్కడ రాజకీయం చేద్దాం అనుకున్న ప్రతి ఒక్కరిలో చలనం వచ్చింది.త్వరలోనే ఆయన సారథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు , ప్రజాసంఘాలతో అఖిల పక్షం ఏర్పాటుకు హోచన, రాజకీయ పార్టీలకు అతీతంగా విద్యార్ధి సంఘాలు ,కార్మిక సంఘాలు , అడ్వొకేట్లు, డాక్టర్స్ , టీచెర్స్ , ప్రజాసంఘాలతో కలిపి అఖిలపక్షం ఏర్పాటు చేసే యోచనలో సబ్బని వెంకట్ ఉన్నట్టు సమాచారం. సంక్రాంతి తర్వాత ఏర్పాటు చేస్తున్నట్టు అయన అనుచరులు వెల్లడించారు.గత ప్రభుత్వం జీవో ఇస్తే , 2 సంవత్సరాల నుండి ప్రస్తుత ప్రభుత్వంఏం చేస్తుందని ప్రశ్న.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై జీవో ఇస్తే , ఈ ప్రభుత్వం టెండర్ లను పిలుస్తూ ఈ ప్రభుత్వంలోని ఎమ్మెల్సీ గత ప్రభత్వాన్ని నిందిస్తూ ప్రజా ఆరోగ్యం పైన రాజకీయ అంశంగా మార్చే ప్రక్రియ సమర్ధనీయం కాదని నియోజవర్గం అంతటా చర్చ నడుస్తుంది. వారికి చిత్తశుద్ధి ఉంటే , ముఖ్యమంత్రి తో మాట్లాడి జీవో రద్దు చేయించాలి అని పలువురు అభిప్రాయపడుతున్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై మున్సిపల్ శాఖ మంత్రిని కలిసే యోచన , సానుకూల స్పందన రాకపోతే హైకోర్ట్ కు వెళ్లే ఆలోచనలో సబ్బని వెంకట్ నిఅఖిల పక్షంను వెంట పెట్టుకుని మంత్రిని, సంబంధిత అధికారులను కలిసే యోచనలో ఉన్నారు.

## మాజీ కౌన్సిలర్ సారంగం మృతి....



**జమ్మికుంట, జనవరి 08( మన వార్త (ప్రతినిధి):** మాజి కౌన్సిలర్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన జమ్మికుంట లో నిచోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన పొనగంటి సారంగం (45) 7వ వార్డు మాజి కౌన్సిలర్ ఆర్థిక ఇబ్బందులతో సూసైడ్ నోట్ రాసి బుదవారం రాత్రి తన వ్యవసాయ బావి దగ్గర పురుగుల (గడ్డి)మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.హుటాహుటిన వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిచారు.పరిస్థితి విషమించడంతో గురువారం ఎం జీ ఎం కు తరలించారు.చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు.నిఅమ్మా నాన్నా నన్ను క్షమించండి పరిస్థితులు బాగోలేక చనిపోతున్నాను,నన్ను కన్నందుకు ప్రయోజకునిగా చూశారు. నా భార్య పిల్లలను బాగుగా చూసుకోండి, నా భార్య (అను)అనుషా అమాయకురాలు,దేవత ఆమెకు ఏమితెలియదు. అను, అత్తా, సారయ్య మామ, నా వార్డు కుటుంబ సభ్యులు నన్ను క్షమించండి మిమ్ములను వీడి వెళ్లిపోతున్నా, విషు,అభి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చక్కగా చదువుకొని గొప్ప పేరు తెచ్చుకొండి,అమ్మను ఇబ్బందులు పెట్టకండి మిమ్ములను వీడి పోతున్నందుకు క్షమించండి, మరో జన్మంటూ వుంటే అను ని కడుపున పుడుతా అని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. ఇది చదివిన కుటుంబ సభ్యులు,బందువులు స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.చిరునవ్వు తో పలకరించే వ్యక్తి మన మద్యలో లేకపాయే అని రోదిస్తున్నారు.నిఅంతలోనే ఎంత పనైంది. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మళ్ళీ కౌన్సిలర్ గా పోటీచేసి గెలుపొంది మీకు సేవలు అందిస్తా అని వార్డు వాసులకు సారంగం చెప్పిన విషయాలను గుర్తు చేసుకుంటూ అంతలోనే ఎంత పనైంది, ఎందుకు ఇంతపని చేసుకుంటివి బిడ్డా అని వార్డు ప్రజలు దుక్కిస్తున్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా దొంతరవేన రమేష్..



**జమ్మికుంట, జనవరి 08( మన వార్త (ప్రతినిధి):**జమ్మికుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం జరిగిన సమావేశంలో మండలంలోని 15 మంది ఉపసర్పంచు లు రమేష్ కు మద్దతు తెలపడంతో మండల ఫోరం ఉపసర్పంచు ల అధ్యక్షుడిగా రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన సహచర ఉప సర్పంచల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కొరకు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం తోని అధికారులతో సమస్యల పరిష్కారం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం తోపాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న మన వార్త దినపత్రిక..




**ఇల్లందకుంట,జనవరి08( మన వార్త (ప్రతినిధి):** ఇల్లందకుంట మండల కార్యాలయంలో తహసిల్దార్ చేతుల మీదుగా మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. నిరంతరం ప్రజా సమస్యల పై వార్త కథనాలు రాస్తూ సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళున్న మన వార్త దినపత్రిక యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించిన ఇల్లందకుంట తహసిల్దార్ రాజమల్లు అభినందించారు.గురువారం మండల కార్యాలయంలో తహసిల్దార్ చేతుల మీదుగా మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో ఇల్లందకుంట రిపోర్టర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎస్సై క్రాంతి కుమార్



**ఇల్లందకుంట,జనవరి08( మన వార్త (ప్రతినిధి):**నిరంతరం ప్రజా సమస్యల పై వార్త కథనాలు రాస్తూ సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళ్తున్న మన వార్త దినపత్రిక యాజమాన్యాన్ని సిబ్బందిని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ అభినందించారు.గురువారం పోలిస్ స్టేషన్లో ఎస్సై చేతుల మీదుగా మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో ఇల్లందకుంట రిపోర్టర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## గృహాజ్యోతి పథకానికి కష్టాలు..



**-మొరాయిస్తున్న వెబ్ సైటు...**

**జమ్మికుంట, జనవరి 08( మన వార్త (ప్రతినిధి):** తెలంగాణలోని గృహ జ్యోతి పథకం అర్హత కలిగిన గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది.అర్హత వుండి పథకం అమలు కాని వారి కోసం మరోసారి అవకాశం ఇస్తూ దరఖాస్తు చేసుకోమనడంతో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవడానికి వెళ్తే వెబ్ సైట్ మొరాయించడంతో మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ పడిగాపులు పడుతున్నారు.నిరసిస్తూ వెనుదిరుగుతున్నారు.నిఅధికారులు సైతం కుస్తీ పడుతున్నారు.

## ప్రీమియర్‌లకు ముందే రికార్డుల దిశగా

# ‘ది రాజాసాబ్’




**హైదరాబాద్** డార్లింగ్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం ‘ది రాజాసాబ్’ విడుదలకు ముందే బాక్సాఫీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మారుతి దర్శకత్వంలో హారర్ ఫాంటసీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా జనవరి 8 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ షోలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, ట్రైలర్, ప్రచార కంటెంట్ సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి.నిసినిమా విడుదలకు ముందే ఉత్తర అమెరికా మార్కెట్‌లో అరుదైన ఘనత సాధించడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యేలోపే అక్కడ ఒక మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లను దాటడం విశేషంగా భావిస్తున్నారు. ప్రభాస్‌కు విదేశాల్లో ఉన్న భారీ అభిమాన వర్గం ముందస్తు బుకింగ్స్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. తొలి స్పందన సానుకూలంగా వస్తే అక్కడ వసూళ్లు మరింత వేగంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.నిఇటీవల కొన్ని పెద్ద చిత్రాలు వాయిదా పడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ‘ది రాజాసాబ్’కు అనుకూల వాతావరణం ఏర్పడిందని సమాచారం. ముఖ్యంగా థియేటర్ల సంఖ్య పెరగడం, ప్రైమ్ షో సమయాలు ఈ సినిమాకు కలిసి వచ్చాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణాలు ప్రీమియర్ బుకింగ్స్‌పై సానుకూల ప్రభావం చూపినట్లు తెలుస్తోంది.నిపీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. ప్రధాన ప్రతినాయకుడిగా సంజయ్ దత్ నటించడం సినిమాకు మరింత బలం చేకూర్చింది. అలాగే బోమన్ ఇరానీ కీలక పాత్రలో కనిపించనుండటం కథపై ఆసక్తిని పెంచుతోంది.నిసంగీత దర్శకుడు తమన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం ఇప్పటికే మంచి స్పందన తెచ్చుకున్నాయి. ప్రభాస్ కొత్త లుక్, స్టైలింగ్ అభిమానుల్లో ప్రత్యేక చర్చకు దారితీస్తున్నాయి. హారర్‌తో పాటు వినోదం, మాస్ అంశాలు సమపాళ్లలో ఉండేలా కథను రూపొందించినట్లు చిత్ర బృందం వెల్లడించింది. సెన్సార్ ప్రక్రియ పూర్తిచేసుకున్న ఈ సినిమాకు పదహారు సంవత్సరాల పైబడిన వారికి అనుమతి లభించింది. మొత్తం మీద భారీ విజువల్స్, ఫాంటసీ టచ్, ప్రభాస్ స్టార్ పవర్ కలిసి ఈ సంక్రాంతి సీజన్‌లో ‘ది రాజాసాబ్’ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

## యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం



**సిడ్నీ** స్వదేశంలో జరిగిన 2025□2026 యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా ఘనంగా ముగించింది. ఐదు టెస్టుల సిరీస్‌ను 4–1 తేడాతో కైవసం చేసుకుని తమ ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టులో ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఉస్మాన్ ఖవాజాకు అంతర్జాతీయ క్రికెట్‌లో చివరిదిగా నిలవగా, సిరీస్ విజయంతో అతడికి ఆస్ట్రేలియా జట్టు ఘనమైన వీడ్కోలు పలికింది.నిచివరి టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 302 పరుగులకు 8 వికెట్లు కోల్పోయిన స్థితిలో ఐదో రోజు ఆటను ప్రారంభించి 342 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఆస్ట్రేలియాకు 160 పరుగుల లక్ష్యం నిర్దేశించబడింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 5 వికెట్లు మాత్రమే కోల్పోయి సులువుగా విజయాన్ని అందుకుంది.నిఓపెనర్లుగా ట్రావిస్ హెడ్ 29 పరుగులు, జాక్ వెదర్‌లాండ్ 34 పరుగులు చేసి శుభారంభం అందించారు. ఆ తర్వాత లబుషేన్ 37 పరుగులు మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ 12 పరుగులు, చివరి మ్యాచ్ ఆడిన ఉస్మాన్ ఖవాజా 6 పరుగులకే వెనుదిరిగారు. అలెక్స్ కేరీ 16 పరుగులు, కామెరూన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు.నిఈ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 384 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా 567 పరుగులకు ఆలౌటైంది. సిరీస్ మొత్తం 26 వికెట్లు పడగొట్టిన మిచెల్ స్టార్క్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల శతకంతో మెరిసిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. మొత్తం మీద యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపించిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ‘పరాశక్తి’ సినిమాకు సెన్సార్ చిక్కులు..



**చెన్నై** శివకార్తికేయన్ నటించిన భారీ అంచనాల మధ్య రూపొందిన పీరియడ్ సినిమా పరాశక్తి ప్రస్తుతం సెన్సార్ సమస్యలతో సస్పెన్స్‌కు గురైంది. ఈ సినిమా క్లియరెన్స్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడుతుందేమో అన్న ఊహాగానాలు సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తున్నాయి. ఇదే తరహాలో ఇటీవల విజయ్ నటించిన జననాయకన్ సినిమాకు కూడా సెన్సార్ కారణంగా ఇబ్బందులు ఎదురైన విషయం తెలిసిందే. ఇప్పుడు శివకార్తికేయన్ సినిమా కూడా అదే బాటలో నడుస్తుండటంతో అభిమానుల్లో ఆందోళన నెలకొంది.నిశివకార్తికేయన్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమాల నేపథ్యంలో రూపొందినట్టు సమాచారం. ఆ కాలంలోని సామాజిక రాజకీయ పరిణామాలను స్పృశిస్తూ కథ సాగుతుండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో వివాదాస్పదంగా మారే అవకాశం ఉందని భావించిన సెన్సార్ బోర్డు ఈ చిత్రాన్ని రివైజింగ్ కమిటీకి పంపినట్లు తెలుస్తోంది. దీంతో సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ఆలస్యం అవుతోంది.నిఈ సినిమా జనవరి 10న గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా, ఇప్పటివరకు సెన్సార్ అనుమతి రాకపోవడంతో చిత్ర బృందం తీవ్ర ఆందోళనలో ఉంది. ఒకవేళ తక్షణమే క్లియరెన్స్ రాకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమవుతాయి. కానీ ఈ సినిమా విషయంలో సెన్సార్ రిపోర్ట్ లేకపోవడంతో తమిళనాడు సహా ఇతర ప్రాంతాల్లో బుకింగ్స్ ప్రారంభం కాలేదు.నివిజయ్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రతిబింబించే అంశాలతో జననాయకన్ సినిమా వార్తల్లో నిలిస్తే, పరాశక్తి ద్రవిడ ఉద్యమ మూలాలను ప్రతిబింబించే కథతో రూపొందినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ రెండు సినిమాలు రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన అంశాలను తాకడం వల్లే సెన్సార్ బోర్డు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు అందరి చూపు ఒక్కటే.. పరాశక్తి సినిమాకు ఎప్పుడు సెన్సార్ క్లియరెన్స్ లభిస్తుంది, అనుకున్న తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుందా లేదా అన్నదానిపై నిలిచింది.

## తిలక్ వర్మకు సర్జరీ కివీస్‌తో టి20 సిరీస్‌కు దూరం అయ్యే ఛాన్స్



**న్యూఢిల్లీ** టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గజ్జల్లో తీవ్ర నొప్పితో బాధపడుతూ సర్జరీ చేయించుకున్నాడు. ఈ గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరగనున్న టి20 సిరీస్‌కు అతడు దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా టి20 వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్‌లకు కూడా అతడు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం.నిహైదరాబాద్ జట్టు తరపున రాజ్‌కోట్‌లో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో ఆడుతున్న సమయంలో తిలక్ వర్మకు గాయం అయ్యింది. ఆ సమయంలోనే గజ్జల్లో తీవ్రమైన నొప్పి ఉన్నట్లు అతడు ఫిర్యాదు చేయడంతో వైద్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్కానింగ్ పరీక్షల్లో కణజాలం చీలినట్లు గుర్తించడంతో నిపుణుల సలహా మేరకు తక్షణమే సర్జరీ నిర్వహించినట్లు బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.నిసర్జరీ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం తిలక్ వర్మ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. అయితే పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం అవసరమని, అతడి రికవరీపై ఎప్పటికప్పుడు వైద్య పర్యవేక్షణ కొనసాగుతుందని బీసీసీఐ తెలిపింది.నిజనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో టి20 సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో తిలక్ వర్మ పాల్గొనడం అనుమానంగానే మారింది. అలాగే ఆ తర్వాత జరిగే టి20 వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లకు కూడా అతడు దూరం అయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. తిలక్ వర్మ ఆరోగ్య పరిస్థితిపై అధికారిక అప్‌డేట్‌ను త్వరలో బీసీసీఐ విడుదల చేయనున్నట్లు సమాచారం.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com